అపురూప దృశ్యకావ్యం

# 'పడమటి గాలి'

ఒక పరిశీలన

జి. బలరామయ్య

ఎమెస్కో

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1) | ఇతివృత్తం | 9 |
| 2) | నాటకీకరణ | 15 |
| 3) | జీవద్భాష | 19 |
| 4) | పేర్లు – మారుపేర్లు – ఊతపదాలు | 36 |
| 5) | సామెతలు, లోకోక్తులు | 42 |
| 6) | అల్పమైన మాటల్లో అనల్ప దృశ్యాలు | 48 |
| 7) | రైతుకీ, పాలేరుకీ సంబంధం | 55 |
| 8) | నిమ్నోన్నత వర్గాల మధ్య ఘర్షణ | 61 |
| 9) | వ్యాపారం | 65 |
| 10) | రాజకీయ నాయకులు – రౌడీలు – ప్రభుత్వాధికారులు | 70 |
| 11) | స్త్రీవాదం – సమానహక్కులు | 77 |
| 12) | ధర్మం – నీతి – నిజాయితి | 81 |
| 13) | రైతు భారతం | 90 |
| 14) | సర్వలక్షణ సమన్విత కావ్యం | 98 |
| 15) | ప్రదర్శనాయజ్ఞం | 110 |
| 16) | విజయం | 133 |
| 17) | ప్రముఖుల అభిప్రాయాలు | 140 |

# ఇతివృత్తం

ఇతివృత్తమంటే కథే. ఇతి అంటే యిది. వృత్తమంటే చుట్టూ. ఇతివృత్తమంటే దీనిచుట్టూ జరిగిన విషయం. అంటే "యిదీ కథ" అని నిర్వచించాల్సి వుంటుంది. ఆధునిక కాలంలో గ్రంథం, నవల, కథానిక, నాటకాల్లోని విషయాన్ని ప్రకటించాల్సి వచ్చినప్పుడు దాన్ని 'ఇతివృత్తం' గానే పరిగణిస్తున్నారు. ఆయా గ్రంథాల్లోని ప్రధాన కథే యితివృత్తం. పెద్దల నిర్వచనం ప్రకారం ప్రధాన కథ ఆఖ్యానమూ, దాని చుట్టూ వున్న యితర చిన్న సంఘటనలు వుపాఖ్యానాలు. అందువల్ల యితివృత్తమంటే వొక గ్రంథంలోని ప్రధాన కథకు సంబంధించిన విషయం.

పడమటి గాలి నాటకం ఒక కథ కాదు. నడుస్తున్న చరిత్ర. చరిత్ర అంటే జరిగిపోయిందీ కాదు. దీన్ని నడచిన, నడుస్తున్న, నడువబోయే చరిత్ర అనాలి. అందులో వున్నది కథ కాదు. వాస్తవం. అది వొక పల్లెటూరి వాస్తవ జీవన చిత్రణ. ప్రధాన కథ, ఉపకథ, ప్రధాన పాత్రలు, దుష్టపాత్రులు, నీచపాత్రలు అంటూ లేవు. పేర్లూ, సంఘటనలూ పుంఖానుపుంఖాలుగా పుట్టుకొస్తూనే వుంటాయి. అందుకే దీన్ని యితి వృత్తమనే చట్రంలో బంధించలేము. అయినా యీ నాటకంలో ఏముందో చూద్దాం.

పంతొమ్మిది వందల తొంభైయవ దశకం మొదటిరోజుల్లో సోవియట్ యూనియన్ పతనమైపోయింది. దాంతో ప్రపంచీకరణా ఆర్థిక సరళీకరణా ప్రారంభమైనాయి. ప్రపంచంలోని అన్ని దేశాలూ తమ తమ దేశాల్లో విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచాయి. ప్రతి రంగంలోనూ ప్రైవేటు సంస్థలు వేళ్ళూనుకున్నాయి. ప్రపంచమంతా వొక కుగ్రామమైపోయింది. బహుళజాతి కంపెనీలు కుప్పలు తెప్పలుగా పుట్టుకొచ్చాయి. గ్రామగ్రామానికీ దళారులు తయారయ్యారు. ప్రభుత్వాలమీద బహుళజాతి కంపెనీల ఆధిపత్యం ప్రారంభమైంది. పరిశ్రమలు స్థాపించడానికి రెట్టింపు ధరల ఆశచూపో నయాన్నో భయాన్నో రైతుల పొలాలు లాక్కోవడం జరిగింది. పరిశ్రమల స్థాపనతో వుద్యోగాలు పెరిగాయి. సంపద పెరిగింది. మనుషుల అవసరాలు పెరిగాయి.